క్లుప్తంగా

దేవాపూర్‌లో కబడ్డీ పోటీలు



కాసిపేట: మండలంలోని దేవాపూర్‌లో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు హాజరయ్యారు. గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు.

ఉత్సాహంగా 6కే రన్

బెల్లంపల్లి: స్వాతంత్య్ర వేడుకలను పురస్కరించుకుని మంగళవారం బెల్లంపల్లిలో 6కే రన్ నిర్వహించారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్సీ (సీఓఈ)పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ప్రిన్సిపల్ ఐనాల సైదులు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ఉత్సాహంగా రన్‌లో పాల్గొన్నారు. బెల్లంపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో సంక్షేమ బాలుర గురుకుల సీఓఈ కళాశాల ఆవరణలో విస్తారంగా మొక్కలు నాటారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కమిషనర్ కె.సమ్మయ్య, సీఓఈ కళాశాల ప్రిన్సిపాల్ ఐనాల సైదులు పాల్గొన్నారు.

ఉత్తమ రేంజ్ అధికారికి ప్రశంస

జన్నారం: ఇందన్‌పల్లి రేంజ్ పరిధిలో, జన్నారం రేంజ్ అధికారిగా ఉత్తమ సేవలందించిన రేంజ్ అధికారి హఫీజొద్దీన్, ఎఫ్‌డీపీటీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. జన్నారం అటవీ డివిజన్ పరిధిలో అడవుల అభివృద్ధి, వన్య ప్రాణుల సంరక్షణలో హఫీజొద్దీన్ చేసిన సేవలకు గుర్తింపుగా ప్రశంస అందుకోవడం జరిగింది.

ఆర్టీసీ బస్సు ఢీకొని లేగదూడకు గాయాలు

చెన్నూర్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఆర్టీసీ బస్సు ఢీకొని లేగదూడకు గాయాలయ్యాయి. చెన్నూర్ నుంచి కాళేశ్వరం వెళ్తున్న ఆర్టీసీ బస్సు బస్టాండ్ ఎదుట లేగదూడను ఢీకొంది. ఈ ఘటనలో దూడ కాలు విరిగింది. ఆ డ్రైవర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. లేగదూడ యజమానులు ఎవరు అనే విషయం తెలియరాలేదు.

అవార్డు గ్రహీతకు న్యాయమూర్తి అభినందన

చెన్నూర్: నియోజకవర్గంలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన అడ్వకేట్ మోతె రాజలింగుకు లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుంచి ఉత్తమ సామాజిక, మానవ హక్కుల కార్యకర్త అవార్డు పొందినందుకు గాను చెన్నూర్ జూనియర్ సివిల్ జడ్జి చల్లూరి సంపత్ కుమార్ ప్రశంసపత్రాన్ని అందజేసి, అభినందించారు.

దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు పంపిణీ

మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల బస్‌స్టేషన్‌లో మంగళవారం దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ జరిగింది. 100మంది దివ్యాంగులకు స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఎం రవీంద్రనాథ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్నేహ ఫౌండేషన్ నిర్వాహకులు కేవీ ప్రతాప్, చిదనందకుమారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగల దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తులపై పరిశీలన

దండేపల్లి: గృహలక్ష్మి పథకంలో ఇళ్ల నిర్మించుకునేందుకు ప్రభుత్వం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించింది. దీంతో ఈ నెల 10 వరకు వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. దండేపల్లి, మేదరిపేటలో ఎంపీడీవో మల్లేశం పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది మంగళవారం క్షేత్రస్థాయిలో దరఖాస్తులు పరిశీలించారు.

భీమిని తహసీల్దార్‌గా భిక్కర్ణదాస్

భీమిని: తహసీల్దార్‌గా భిక్కర్ణదాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కుమురం భీం జిల్లా నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు పేర్కొన్నారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.



జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు



జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్



జెండా ఆవిష్కరిస్తున్న కొక్కిరాల సురేఖ, ప్రేమ్‌సాగర్‌రావు



జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి



పంద్రాగస్ట్ సంబురం..!



సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మంగళవారం పంద్రాగస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఊరూరా, వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జాతీయ గీతాలాపన చేసి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు జెండా ఎగురవేశారు. చిన్నారులు స్వతంత్ర్య సమరయోధుల వేషధారణల్లో అలరించారు. పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

- మంచిర్యాల నియోజకవర్గంలో జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, జెడ్పీ సీఈవో నరేందర్, ఎమ్మెల్యే దివాకర్‌రావు, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, మాజీ తెలంగాణ రాష్ట్ర ఫిలిం కార్పొరేషన్ చైర్మన్ పుస్కూరి రామ్మోహన్‌రావు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరీశ్ చందర్ రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, యూనివర్సల్ కోఆపరేటివ్ అర్బన్ చైర్మన్ వి. వినయ్ కుమార్, డైరెక్టర్లు కెఎస్ఎం రావు, ఆర్. ప్రసాద్‌రావు, జి. రాజలింగు, ఎస్. భాగ్యలక్ష్మి, బ్యాంక్ సీఈవో కేవీఎస్ఎన్ మూర్తి,అంజనీ పుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి, డీఆర్‌డీవో శేషాద్రి, జిల్లా తూనికల కొలతల అధికారి శంకర్, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా టెలికాం అధికారి శ్రీధర్, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలగాని సుదర్శన్, మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్‌గౌడ్, డీఐఈవో శైలజ, డీఈవో యాదయ్య, ఆర్టీసీ డిపో డీఎం రవీంద్రనాథ్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. నస్పూర్‌లో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రమేశ్, ఆర్‌ఓ సతీష్, ఎస్ఆర్‌పీ 3అండ్ 3ఏ గనిపై డిప్యూటీ జనరల్ మేనేజర్ సంతోష్‌కుమార్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, గని రక్షణాధికారి శ్రీధర్, హాజీపూర్‌లో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, ఎంపీఐ వివేకానంద్‌రెడ్డి, 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్‌భాషా, అసిస్టెంట్ కమాండెంట్ రఘునాథ్‌చౌహాన్, క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, లక్సెట్టిపేటలో జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్, మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, ఎక్సైజ్ సీఐ బాబా తదితరులు పాల్గొని జెండా ఆవిష్కరించారు.
- బెల్లంపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, న్యాయమూర్తి ముకేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, ఆర్డీవో సురేష్, ఏసీపీ పంతాటి సదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వన్‌టౌన్‌లో ఎస్‌హెచ్‌ఓ శంకరయ్య, బెల్లంపల్లిరూరల్ సర్కిల్ కార్యాలయంలో సీఐ ఎస్.రాజ్‌కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ, ఆయా మండలాల్లో పోలీసు అధికారులు,రాజకీయ పార్టీల నాయకులు జెండా ఎగురవేశారు.
- చెన్నూర్ నియోజకవర్గంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రాంలాల్ గిల్డా, జడ్జి సంపత్, సీఐ వాసుదేవ రావు, ఎక్సైజ్ సీఐ హరి, డాక్టర్ సత్యనారాయణ, జైపూర్‌లో ఏసీపీ మోహన్, మందమర్రిలో జెడ్పీ సీఈవో నరేందర్, సీఐ మహేందర్ రెడ్డి, జీఎం మోహన్‌రెడ్డి, సేవా సమితి అధ్యక్షురాలు యశోద, ఎస్వో టు జీఎం రాజేశ్వరరెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఆఫీస్ ఓఎస్ రాజలింగు, పోలీసు అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొని జెండా ఆవిష్కరించారు.



జెండా ఆవిష్కరిస్తున్న రామ్మోహన్‌రావు



బెల్లంపల్లి కోర్టు వద్ద...



క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో..



జైపూర్: జెండా ఆవిష్కరిస్తున్న ఏసీపీ



జెండా ఆవిష్కరిస్తున్న డీఆర్‌డీవో శేషాద్రి



అంజనీ పుత్ర ఎస్టేట్స్ ఆధ్వర్యంలో...



గౌరవ వందనం చేస్తున్న కమాండెంట్



మందమర్రి ఉత్తమ ఉద్యోగులతో జీఎం



తెలంగాణ బీసీ జాగృతి కార్యాలయంలో...



దండేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



లక్సెట్టిపేటలో బహుమతి అందిస్తూ..



యూనివర్సల్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో



జెండా ఎగురవేస్తున్న ప్రవీణ్



లక్సెట్టిపేటలో..



భీమారంలో...



జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీ సీఈవో నరేందర్



జెండా ఆవిష్కరిస్తున్న డీఐఈవో శైలజ



నస్పూర్‌లో...



తూనికలు కొలతల కార్యాలయంలో..



జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య



సీపీఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న లక్ష్మణ్



చెన్నూర్: జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



మంచిర్యాలఅర్బన్: జెండా ఆవిష్కరిస్తున్న డీఈవో



చెన్నూర్ కోర్టులో మెజిస్ట్రేట్ సంపత్



చెన్నూర్: వేషధారణలో చిన్నారులు





కొమ్మెరలో ర్యాలీ తీస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

ఎమ్మెల్యే దివాకర్‌రావు జన్మదిన వేడుకలు

మంచిర్యాలరూరల్(హాజీపూర్)/నస్పూర్/మంచిర్యాల టౌన్: మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేకు కట్ చేసి వేడుకలు జరిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్కసుమన్, జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, పలువురు కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. హాజీపూర్‌లో ఎంపీపీ మందపల్లి స్వర్ణలత, ఎమ్మెల్యే దివాకర్‌రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేయించిన ఇరువురి కేక్‌లు కట్ చేసి సంబురాలు జరిపారు. అనంతరం ఎమ్మెల్యే, ఎంపీపీలకు హాజీపూర్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మొగిళి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జీవన్‌రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీకో ఆప్షన్ నహీంపాషా పాల్గొన్నారు. దండేపల్లిలోని మామిడిపల్లి గ్రామంలో పంట పొలంలో వరినాట్లు వేస్తున్న మహిళలు ఎన్.డీ.ఆర్(నడిపెల్లి దివాకర్‌రావు) ఇంగ్లిష్ అక్షరాలు ఏర్పాటు చేసి, అక్కడే కేక్ కట్ చేసి, ఎమ్మెల్యేపై కూలీలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.



